ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
10 Aug 2024 - Page 9 )
https://epaper.prajakalam.com/clip/26918

# టికేఆర్ కళాశాలలో యాంటీ డ్రగ్ అవగాహన

## -మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి -యాంటీ డ్రగ్ బ్యూరో డీఎస్పీ సుబ్బరామిరెడ్డి

బాలాపూర్, ఆగస్టు 09.(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఎస్ ఎస్ ఎస్ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ సుబ్బరామిరెడ్డి రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా తీగల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ వ్యసనాలకు అలవాటు కాకుండా వారి యొక్క జీవిత లక్ష్యాలను నిర్దేశించుకొని ఆశయాలకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి వారి యొక్క కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా తయారు కావాలని సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ అవేర్నెస్ కోసం మేము ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇంకా ఎక్కడో ఏదో ఒకచోట డ్రగ్స్ మహమ్మారిన విద్యార్థులు వారి జీవితాలను నాశనం చేస్తుంది ముఖ్యంగా మన దేశాన్ని శత్రు దేశాలు ఫైనాన్షియల్ గా మరియు డామినేట్ చేసే విధంగా వారు అనేక మార్గాల ద్వారా మన దేశానికి డ్రగ్స్ ను సరఫరా చేస్తున్నారు ముఖ్యంగా మన రాష్ట్రానికి వేరే రాష్ట్రాల నుండి కూడా డ్రగ్ సరఫరా అవుతుంది పోలీస్ శాఖ ఎంత అరికట్టినప్పటికీ కొంతమంది ఓవరేవ మార్గాన మన దేశానికి రావడం ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ శాతం వీటికి అలవాటు పడి జీవితాలు పాడు చేసుకుంటున్నారు



కావున పోలీస్ శాఖ విద్యార్థి దశలోనే వాటిని సమూలంగా అరికట్టడానికి కళాశాలలోనే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మనం వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ సిఐ ప్రదీప్ కుమార్ శ్రీనివాస్ మీర్పేట్ సిఐ నాగరాజు ఎస్ఎస్ఎస్ ఇంచార్జ్ సునీత ప్రిన్సిపల్స్ డీవి రవిశంకర్ మదన్మోహన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org

# విద్యార్థులు అందరూ వ్యసనాలకు అలవాటు పడవద్దు

- మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి
- టీకేఆర్ కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం



మహేశ్వరం, అగస్టు9 (జనంసాక్షి) : మీర్‌పేట్‌లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో టికేఆర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఎన్ఎస్ఎస్ , తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించగా అతిథిగా టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, తెలంగాణ యాంటీ నారో ట్రిక్స్ బ్యూరో డీస్పీ సుబ్బరామిరెడ్డి హాజరయ్యారు. తీగల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ వ్యసనాలకు అలవాటు కాకుండా వారి యొక్క జీవిత లక్ష్యాలను తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా తయారు కావాలని సూచించారు.డీస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ అవేర్నెస్ కోసం మేము ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇంకా ఎక్కడో ఏదో ఒకచోట డ్రగ్స్ మహమ్మారిన పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. పోలీస్ శాఖ విద్యార్థి దశలోనే వాటిని సమూలంగా అరికట్టడానికి కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.

# విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి



## - మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి.

మహేశ్వరం, ఆగస్టు 9 నిజం, న్యూస్ ప్రతినిధి:విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్ పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కార్యక్రమంలో డి.ఎస్.వి సుబ్బరామిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రుల లక్ష్యం మేరకు ఉన్నతమైన విద్యలను చదివి అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో పయనించాలని ఆయన సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎదిగి తల్లిదండ్రులతో పాటు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. డ్రగ్స్ నిలువలపై ఎక్కడైనా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. కొంతమంది యువకులు డ్రగ్స్ మహమ్మారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ సీఐ ప్రవీణ్ కుమార్, మీర్ పేట్ సిఐ నాగరాజు, శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి సునీత, ప్రిన్సిపాల్ లు డివి రవిశంకర్, మురళీమోహన్ విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిజం

Need Reporters Contact Us:+919848581888-https://epaper.nijamnews.in/clip/93788-Nijam Cheputham Daily Newspaper 10-08-2024 - TELANG

epaper.vishvambhara.com
10 Aug 2024 - Page 8

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**విశ్వంభర, మీర్‌పెట్ :** కళాశాల దశ విద్యార్థులకు ఎంతో ముఖ్యమని, ఈ దశలోనే చదువుపై దృష్టి సారించి చెడు వేసినాలకు దూరంగా ఉండాలని మాజీ శాసనసభ్యులు, టీకేఆర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో టీకేఆర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎన్ఎస్ఎస్, తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో వారి ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిలుగా తీగల, తెలంగాణ యాంటీ నారో ట్రిక్స్ బ్యూరో డీ.ఎస్.పీ సుబ్బరామిరెడ్డి లు హాజరయ్యారు. అనంతరం తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండాలన్నారు. వారి యొక్క జీవిత లక్ష్యాలను, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి వారి యొక్క కళాశాల కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా తయారు కావాలని సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ అవేర్నెస్ కోసం మేము ఎన్నో కార్యక్రమాలు



చేపట్టినప్పటికీ ఇంకా ఎక్కడో ఏదో ఒకచోట డ్రగ్స్ మహమ్మారిన విద్యార్థులు వారి జీవితాలను నాశనం చేస్తుంది. ముఖ్యంగా మన దేశాన్ని శత్రు దేశాలు ఫైనాన్షియల్ గా, డామినేట్ చేసే విధంగా వారు అనేక మార్గాల ద్వారా మన దేశానికి డ్రగ్స్ ను సరఫరా చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ సీఐ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సీఐ నాగరాజు, సునీత, ప్రిన్సిపల్స్ డివి రవిశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారొద్దు



▶▶ మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి హితవు

మన తెలంగాణ/బాలాపూర్ : దుర్వ్యసనాలకు బానిసలుగా మారకుండా జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆకాంక్షలు, విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశయాలకు అనుగుణంగా నిర్దేశించుకున్న తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడే ఉత్తమ పౌరులుగా నేటితరం విద్యార్థులు తయారుకావాలని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని మేడిబావిలో గల టికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో టికెఆర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఎస్ఎస్ఎస్, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్‌బ్యూరో సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్‌బ్యూరో డిఎస్‌పి సుబ్బరామిరెడ్డితో కలిసి తీగల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వేళ్లూనుకుంటున్న డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో చేపడుతున్న చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. డిఎస్‌పి సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు తాము ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఎక్కడో ఒకచోట డ్రగ్స్‌మహమ్మారి బారినపడి విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కీసర నాగరాజు, ఎస్ఎస్ఎస్ ఇన్‌ఛార్జ్ సునీత, ప్రిన్సిపల్ డి వి రవిశంకర్, మురళీమోహన్, పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**దిశ, మీర్ పేట్**: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ జీవిత లక్ష్యాలను, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని టీకేఆర్ విద్యా సంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం టీకేఆర్ ఇంజినీరింగ్ సొసైటీ, ఎన్ఎస్ఎస్, తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీకేఆర్ విద్యా సంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో పాటు తెలంగాణ యాంటీ నారో టిక్స్ బ్యూరో డీఎస్పీ సుబ్బరామిరెడ్డి హాజరయ్యారు. డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. డ్రగ్స్ అవేర్నెస్ కోసం పోలీసు వారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇంకా ఎక్కడో ఏదో ఒకచోట విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారితో వారి జీవితాలను నాశనం చేస్తుందనీ, పోలీస్ శాఖ కట్టడి చేసినప్పటికీ ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ ఓడరేవుల ద్వారా సరఫరా అవుతుందన్నారు. అనంతరం పోలీసు అధికారులతో కలిసి డ్రగ్స్ అవేర్నెస్ కోసం వాల్ పోస్టర్లు వి డుదల చేశారు. నార్కోటిక్ ఇన్స్పెక్టర్స్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, మీర్ పేట్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి సునీత పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# టీకేఆర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

మీర్‌పేట్, ఆగస్టు 9(ప్రభ న్యూస్): మీర్పేట్‌లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో టీకేఆర్ ఇంజ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఎన్ఎస్ఎస్, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ సుబ్బరామిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, భావి భారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులు వ్యసనాలకు అలవాటు కాకుండా వారి జీవిత లక్ష్యాలను, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి వారి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా తయారు కావాలని సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, డ్రగ్స్ కి అలవాటు కాకుండా ఉండడం కోసం మేము ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇంకా ఎక్కడో ఏదో ఒకచోట డ్రగ్స్ మహమ్మారిన పడి విద్యార్థులు వారి జీవితాలను నాశనం చేస్తుంది. ముఖ్యంగా మన దేశాన్ని శత్రు దేశాలు ఫైనాన్షియల్ గా మరియు డామినేట్ చేసే విధంగా వారు అనేక మార్గాల ద్వారా మన దేశానికి డ్రగ్స్ ను సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రానికి వేరే రాష్ట్రాల నుండి కూడా డ్రగ్ సరఫరా అవుతుందని, పోలీస్ శాఖ ఎంత అరికట్టినప్పటికీ కొంతమంది ఓడరేవు మార్గాన మన దేశానికి రావడం ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ శాతం వీటికి అలవాటు పడి జీవితాలు పాడు చేసుకుంటున్నారని, పోలీస్ శాఖ విద్యార్థి దశలోనే వాటిని సమూలంగా అరికట్టడానికి కళాశాలలోనే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. మనం వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ సిఐ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, మీర్పేట్ సిఐ నాగరాజు, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ సునీత ప్రిన్సిపల్స్ డివి రవిశంకర్, మురళీమోహన్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీకేఆర్

వనస్థలిపురంలో పుట్టకు పాలుపోస్తున్న భక్తులు   భక్తిని చాటుకున్నారు. నాగుల   సదారి పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

- టీకేఆర్ కాలేజీలో అవగాహన సమావేశంలో వక్తలు

సరూర్‌నగర్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, డ్రగ్స్‌కు అలవాటుపడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పలువురు వక్తలు సూచించారు. శుక్రవారం మీర్‌పేట్‌లోని టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్త ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తీగల, సుబ్బరామిరెడ్డి, శ్రీనివాస్

డీఎస్పీ సుబ్బరామిరెడ్డి, ఎల్బీనగర్ డీసీపీ శ్రీనివాస్ హాజరై యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకుంటున్న వారిలో విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నట్లు తమ విభాగం నిర్వహిస్తున్న దాడుల ద్వారా స్పష్టమవుతున్నదని, డ్రగ్స్‌బారిన పడితే భవిష్యత్తు అంధకారమయమవుతుందని అన్నారు. ఈ దృష్ట్యా విద్యార్థులు తమ తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో నార్కోటిక్స్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ కె.నాగరాజు, టీకేఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి సునీత, ప్రిన్సిపాళ్లు రవిశంకర్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.